



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

గురువారం 05 ఫిబ్రవరి 2026


## ఆధ్యాత్మిక శోభతో....
# ఏడుపాయల జాతర ...

### మహాశివరాత్రి వనదుర్గ జాతర ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు.. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**పాపన్నపేట మేజర్ న్యూస్:**
మహాశివరాత్రి జాతర ఆధ్యాత్మిక శోభతో ఘనంగా నిర్వహించేందుకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పరిసర ప్రాంతాలను వనదుర్గ అమ్మవారి పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు 3 రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ

మిగతా 2 లో..

## హరీశ్ రావు సమక్షంలో చేరికలు

**జిన్నారం మేజర్ న్యూస్:**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని మాజీ మంత్రి , పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు విమర్శించారు. బుధవారం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో జరిగిన సమావేశంలో హరీష్ రావు మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించడమే లక్ష్యంగా వార్డు స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అభ్యర్థుల విజయానికి కృషిచేసి మునిసిపాలిటీలపై గులాబీ జెండా ఎగరవేయాలి అని దిశా నిర్దేశం చేశారు. అనంతరం గడ్డపోతారం, జిన్నారం మున్సిపాలిటీలకు చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. వారికి హరీష్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ జడ్పిటిసి బాల్ రెడ్డి ,స్థానిక నాయకులు సురేందర్ గౌడ్, వెంకటేశం గౌడ్, పార్టీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ సామాజిక న్యాయ
# దినోత్సవం నిర్వహణ

### అడిషనల్ కలెక్టర్ మాధురి





**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి.....**
వివక్ష, అసమానతలకు తావు లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యమని అడిషనల్ కలెక్టర్ మాధురి పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఫిబ్రవరి 4న తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాధురి మాట్లాడుతూ, సామాజిక న్యాయం అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, మహిళలు, దివ్యాంగుల అభ్యున్నతికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులు, సమానత్వం, సోదరభావం వంటి విలువలను ప్రతి పౌరుడు ఆచరణలో

మిగతా 2 లో..

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం



4 లో..

## ఏడుపాయల వన దుర్గ అమ్మ వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



7 లో..

## దేవాలయ ప్రాంగణాల్లో ఎలాంటి కుల సంఘాల భవనాలు నిర్మించవద్దు

3 లో..

### ఆధ్యాత్మిక శోభతో....

# ఏడుపాయల జాతర ...



(మొదటి పేజీ తరువాయి..)

సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏడుపాయల అమ్మవారి క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా అమ్మవారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, జాతరకు ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు.

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

మత్స్య శాఖ ఆధ్వర్యంలో 150మంది గజ ఈతగాళ్లు.

2 ఫైర్ డిపార్ట్మెంట్ ద్వారా అగ్నిమాపక వాహనాలు, ఒక ద్విచక్ర వాహనం అందుబాటులో ఉంచుతున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 5 ప్రదేశాలలో క్యాంప్ లు, నాలుగు 108 అంబులెన్సు లు, లక్ష వో ఆర్ ఎస్ ప్యాకెట్ లు, మందులు, అంత్యవసర మందులు, 28 మంది డాక్టర్లు, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ 4, 80 మంది ఆయుష్ డాక్టర్లు, ఏఎన్ఎంలు100, ఇతర వైద్య సిబ్బంది మొత్తం 300 మంది పనిచేస్తారని తెలిపారు. ఆర్టీసీ ద్వారా ప్రతి రోజు వివిధ రూట్లలో 140 బస్సులు మూడు రోజుల పాటు మొత్తం 420 బస్సులు నడుస్తాయని తెలిపారు. టేకుల గడ్డ బస్టాండ్ నుండి 10 ఉచిత మినీ బస్సులు తిరుగుతాయి తెలిపారు.

***ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9 సంచార బృందాలు, 2 చెక్ పోస్టులు,***

మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ శాఖల సమన్వయంతో 144 నల్లాలు, 45 మంది మానిటరింగ్ చేస్తారని, 400 మంది కార్మికులు, 498 మరుగు దొడ్లు, వాటర్ ట్యాంకర్లు 40, ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పంచాయతీ శాఖ ద్వారా 18 మంది సెక్టార్ అధికారులు, 180 మంది పంచాయతీ కార్యదర్శులు, 640 మంది మల్టీ పర్పస్ కార్మికులు, రెండు షిఫ్టులో పని చేయనున్నారు .13 తేదీ నుంచి 18 వ తేదీ వరకు పనులు చేయనున్నారు. డస్ట్ బిన్స్, బ్లీచింగ్ పౌడర్, పాగింగ్ చేయనున్నారు.

పోలీసు బందోబస్తు...

జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 04 డీఎస్పీలు, 23 మంది సీఐలు, 80మంది ఎస్సైలు, 45మంది ఏఎస్సైలు, 96మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 250 మంది కానిస్టేబుళ్లు, 84 మంది మహిళా కానిస్టేబుళ్లు, 234 మంది హోంగార్డులు, 14మంది మహిళా హోంగార్డులు మొత్తం 829 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీఓ రమాదేవి, నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, నాగ్సన్పల్లి సర్పంచ్ సుశీల, ఆలయ కార్య నిర్వహణ అధికారి వీరేశం, తహసిల్దార్ సతీష్ కుమార్, కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస చారి, వివిధ శాఖల జిల్లా అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖేడ్ లో బిఆర్ఎస్ జోరుగా ప్రచారం ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి





## ఘనంగా తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి..)

పెట్టినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవు తుందన్నారు. ఈ సందర్భంగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జగదీష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విశాలాక్ష్మి, ఇతర జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రచారాన్ని ప్రారంభించిన ఇండిపెండెంట్ అభ్యర్థి స్వప్న

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్



మున్సిపాలిటీ ఎన్నికల్లో సంగారెడ్డి లోని 30 వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న స్వప్న ప్రచారాన్ని ప్రారంభించారు. వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ఫుట్బాల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. గతంలో 33 వ వార్డులో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తనను మళ్ళీ గెలిపిస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు చంద్రిక కరుణాకర్ వార్డు పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకి శ్రీకారం



**పుల్కల్ మేజర్ న్యూస్;;**

చౌట్కూర్ మండల పరిధిలోని చక్రియాల్ గ్రామం అభివృద్ధికి బాటలు వేస్తూ ప్రగతి పథంలో దూసుకెళ్తుంది. గౌ.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహా ఆశీస్సులతో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ శ్రీమతి & శ్రీ అనసూజ రాజశేఖర్ ల ప్రత్యేక చొరవతో మన గ్రామ అభివృద్ధికి 70.00 లక్షల పై చిలుకు పనులు మంజూరయ్యాయి. దీనిలో భాగంగా పాఠశాల ప్రహరీ గోడ, అంగన్వాడీ కేంద్రం, గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణం, అంగన్వాడీ కేంద్ర పునరుద్ధరణ వంటి పనులు రావటంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు. సర్పంచ్ గారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా మౌలిక సదుపాయాలు, ఆర్థిక వృద్ధి, జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా, గ్రామ అభివృద్దే ప్రధాన లక్ష్యంగా పని చేసి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలుపుతామని సర్పంచ్ శ్రీమతి & శ్రీ అనసూజ రాజశేఖర్ గారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మొగులయ్య, వార్డు సభ్యులు లక్ష్మణ్, మరియమ్మ, విజయ శ్రీనివాస్, పావని నరోత్తమ్ రెడ్డి, టి.శ్రీశైలం, కె.శ్రీకాంత్, ఎ. జ్యోతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ గారు, ఆత్మకమిటీ చైర్మన్ మల్లారెడ్డి,మాజీ జడ్పీటీసీ సుభాష్ రెడ్డి,గంగోజిపేట్ సర్పంచ్ నవనీత అశోక్, వెంకటకిష్టాపూర్ సర్పంచ్ గణేష్, శ్రీనివాస్ రెడ్డి, బాలగౌడ్, మాజీ ఎంపీటీసీ జి. రాములు, టి. పండరి, విష్ణు వర్ధన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ బి. లక్ష్మణ్, ఆర్. సత్యనారాయణ, అంజిరెడ్డి,రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఉప్పరి దేవదాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద పండరి, రాంచంద్రారెడ్డి, దయాకర్ రెడ్డి, చెన్నా రెడ్డి, బి.మాధవ రెడ్డి, ఎల్లయ్య, లింగయ్య,మన్నే నర్సింలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బి.ఆనందం, చీ.లక్ష్మినారాయణ,శేఖర్, అందోల్ రాములు, శ్రీశైలం, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కరపత్రాల ఆవిష్కరణ




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

శ్లోకాది స్కూల్ నూతన కరపత్రాల విడుదల కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ అసన్ దుదేకుల , డైరెక్టర్ పుల్లూరి ప్రకాష్, స్కూల్ ప్రిన్సిపాల్ పవిత్ర రెడ్డి స్కూల్ ఇన్‌ఛార్జ్ చందన రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. నాణ్యమైన విద్యను అందించడంలో మా ప్రయాణానికి ఈ ఆవిష్కరణ ఒక ముఖ్యమైన మైలురాయి.

***మా ప్రత్యేకతలు:***

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి మరియు విద్యా నైపుణ్యాల పెంపుదల కోసం మేము ఈ క్రింది వినూత్న కార్యక్రమాలను పరిచయం చేస్తున్నారు.శ్లోక వికాసం: JEE, NEET మరియు ఒలింపియాడ్ పరీక్షలలో రాణించడానికి ప్రత్యేక శిక్షణ.ఇంటిగ్రేటెడ్ కరికులమ్: శ్లోక ది స్కూల్: నుండి 8వ తరగతి వరకు.నర్సరీ నుండి 10వ తరగతి వరకు.కాంపిటీటివ్ కోచింగ్: ప్రాథమికోన్నత తరగతుల (ఖజూజూవతీ ౯తీఱఎఝతీఎ) నుండి పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయడం.అధునాతన ప్రోగ్రామ్స్: మారుతున్న కాలానికి అనుగుణంగా ూ× (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) మరియు రోబోటిక్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించడంజరుగుతుంది. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వారు అన్నారు.

## అదృశ్యమైన దమ్ము వెంకటేష్ శవం లభ్యం.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలం ,వట్పల్లి గ్రామస్తుడు దమ్ము వెంకటేష్ 31బి 0 1 26 నాడు కనిపించకుండా పోయినాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, వట్టిపల్లి ఎస్సై లవ కుమార్ కేసు నమోదు చేసినారు. 04బి02 26 నాడు, నాలుగు గంటల సమయంలో కొత్తగా నిర్మిస్తున్న ఒక భవనంలో లిఫ్ట్ గుంతలో శవం లభించినట్లు ఎస్సై లవ కుమారు తెలిపినారు.

## ప్రచారం హోరు...ఎన్నికల జోరు..!

**అవకాశం ఇవ్వండి... సేవకునిగ పని చేస్తా..!**

**మూడవ వార్డు అభ్యర్థి పురుషోత్తం రెడ్డి**

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అంటు పస్తపూర్ లోని 3వ వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి పెద్దమర్రి పురుషోత్తం రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగం గా వార్డు ప్రజలు ఆదరి ంచి ఆశీర్వాదించాలని ఓటర్లను ఆకర్షించారు. ఇంటిం టికి తిరుగుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృ ద్ధిని ప్రజలకు వివరిం చారు. మాజి మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావుల సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మూడవ వార్డు పెద్దలు ఉన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా..!



**25వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మహ్మద్ జాకీర్ సాబ్**

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

ఒక్కసారి అవకాశం ఇవ్వండని తమను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, వార్డును అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచుతానని 25వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ జాకీర్ సాబ్ అన్నారు. బుధవారం ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజకీయ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి యువతరానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేలా పనిచేస్తానని ఆయన అన్నారు. మాజీ సీఎం, అధినేత కెసిఆర్, మాజి మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావుల సహకారంతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. వార్డు అభివృద్ధికై తన దగ్గర ప్రత్యేక ప్రణాళిక ఉందని దాన్ని అమలు చేసి చూపిస్తానని ఆయన అన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# దేవాలయ ప్రాంగణాల్లో ఎలాంటి కుల సంఘాల భవనాలు నిర్మించవద్దు

**- బీజేపీ సీనియర్ నాయకులు నర్సింగ్ గౌడ్**



**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

రామచంద్రాపురం పట్టణంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలకు విచ్చేసిన నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ పర్యటనలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. బుధవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలో దాదాపు 40 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మీకి వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నం చేసిన బీజేపీ నాయకులు, స్థానికులను పోలీసులు అడ్డుకున్నారు. స్థానిక హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో కుర్మసంఘం భవన నిర్మాణం వద్దంటూ బీజేపీ నాయకులు నరసింహ గౌడ్, పలువురు గ్రామస్తులు స్థానిక కార్పొరేటర్ అనుచరుల మధ్య వాగ్వివాదం పెరిగి తోపులాట జరగడంతో పోలీసులు రావడంతో సద్దుమణిగింది. అనంతరం బీజేపీ సీనియర్ నాయకులు నర్సింగ్ గౌడ్, పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.. హనుమాన్ దేవాలయం ప్రాంగణంలో కుర్మసంఘం భవనాన్ని నిర్మించటంపై మండిపడ్డారు. దేవాలయాల ప్రాంగణాల్లో కుల సంఘాల భవనాలను నిర్మించటం ఏమిటంటూ ప్రశ్నించారు. ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా కమ్యునిటీ భవనాన్ని నిర్మించాలని, ఇదే విషయంపై హెచ్ఎండిఏకు, జోనల్ కమిషనర్ కు, డిసికి వినతిపత్రాలు ఇవ్వడం కూడా జరిగిందని అన్నారు. మేయర్ ను అడ్డుకోవడం మా ఉద్దేశం కాదని, అభివృద్ధిలో మేము భాగస్వామ్యం అవుదామని, అభివృద్ధి అవుతుంటే మాకు సంతోషమేనని అన్నారు. కానీ స్థానిక కార్పోరేటర్ ఒంటెద్దు పోకడలతో మేయర్ ను కూడా తప్పుదోవ పట్టిస్తున్నారని వాపోయారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# మద్యపాన నిషేధంపై గ్రామస్తుల తీర్మాణం



**మునిపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దలోడి(లోనికాలాన్) లో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం బుధవారం గ్రామ సర్పంచ్ హన్మంత్ రాజు అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో మద్యపానం నిషేధిస్తూ తీర్మానం చేశారు గ్రామంలో మద్యపానంతో పాటు 18 ఏళ్ల లోపు వారికి దుకాణాదారులు సిగరెట్లు అమ్మకాలు చేయొద్దని తీర్మాణంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజు మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్‌షాపుల వల్ల యువత చెడిపోతున్నారని, మద్యపానం వల్ల కుటుంబ సభ్యుల మధ్య గొడవలు అవుతున్నాయని, అందుకే మద్యపానాన్ని గ్రామస్తుల కోరిక మేరకు నిషేదిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా గ్రామంలో మద్యం అమ్మకాలు జరిపితే పోలీసులకు సమాచారం అందించి జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ విషయాన్ని గుర్తించి గ్రామంలో మార్పు కోసం ప్రతి ఒక్కరూ పాటు పడి గ్రామ పంచాయతీలో తీర్మానించిన మద్యపాన నిషేదానికి సహకరించాలని సర్పంచ్ రాజు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మన్నె ప్రేమ్‌నంద్, పంచాయతీ కార్యదర్శి యాదగిరి, వార్డు సభ్యులు సభ్యులు పట్లోళ్ల జయమ్మ , మన్‌సాన్‌పల్లి జనార్ధన్, కోర్మని భారతమ్మ, సూర్ణ మౌనిక సుధాకర్, మన్నె వినోద్ రావు, మహిళా సంఘం అధ్యక్షురాలు వడ్డే శాంతమ్మ, అలిగే శాంతమ్మ, సూర్ణ కేజీవమ్మ, ఆశా వర్కర్లు సావిత్రి, రోషమ్మ, అంగన్వాడి టీచర్ మంజుల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం





## ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ మండల పరిధిలోని ర్యాలమడుగు గ్రామానికి చెందిన లక్ష్మి ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశోత్సవంలో బుధవారం పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేదలకు స్వంతింటి కలను సాకారం చేస్తున్నామని, ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. అలాగే "పేదలు, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి మా ప్రభుత్వం ప్రతి క్షణం కట్టుబడి ఉంది. ర్యాలమడుగు గ్రామంలో లక్ష్మి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం జరగడం సంతోషకరం. ఇలాంటి మరిన్ని ఇళ్లు మంజూరు చేసి, పూర్తి చేయడానికి మా ప్రయత్నాలు ఉంటాయి" అని అన్నారు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇసుక ఉచితంగా, రుణ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అర్హులు వాడకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గ్రమంలో సీసీ రోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ర్యలమడుగు గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా నిలబడిన అభ్యర్థులను సస్పెండ్ చేసిన కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటి





**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్** కాంగ్రెస్ కండువా వేసుకుని కాంగ్రెస్ పార్టీకి కాకుండా ఇతర పార్టీలకు ఓట్లు వేయించే సునీల్ జై కుమార్ ప్రస్తుతం 29 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన అభ్యర్థి కి వ్యతిరేఖంగా స్వతంత్ర అభ్యర్థి గా నిలబడ్డాడు. పార్టీ వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడుతున్న సునీల్ జై కుమార్ ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది. పార్టీ అభ్యర్థి కి వ్యతిరేఖంగా 30 వార్డులో స్వతంత్ర అభ్యర్థి గా నిలబడిన ఎక్స్ కౌన్సిలర్ నవాత్ నాగరాజు ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగింది. యూత్ కాంగ్రెస్ లో పనిచేస్తున్న ఒక అనామకుడు పార్టీ నిర్ణయానికి వ్యతిరేఖంగా 18 వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేస్తున్నాడు. పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా పార్టీ ని నష్టపరుస్తున్న ఆ అనామకుడు ని యూత్ కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేయడం జరిగింది. ఈ ముగ్గురిని సస్పెండ్ చేస్తూ సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల కమిటీ నిర్ణయం తీసుకుందనిమున్సిపల్ ఎన్నికల కమిటీ సభ్యులుతో పాజి అనంత్ కిషన్‌రఘు గౌడ్‌జార్జ్ బొంగుల రవి తెలిపారు.

# ప్రచారం ఉధృతం చేసిన 6 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి రాజు గౌడ్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్** సంగారెడ్డిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపం దుకుంది. ప్రధాన పార్టీలు ప్రచారంలో దూసుకు పోతు న్నాయి. 6 వ వార్డు బీజేపీ అభ్యర్థి రాజు గౌడ్ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకు పోతున్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేర్చే బాద్యత తీసుకుంటానని ఆయన అన్నారు. వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలు ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. వార్డుకు ఎక్కువ నిధులు తెచ్చి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు.ప్రచారం లో వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి మద్దతు



## ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమక్షంలో చేరిన బుడగ జంగం ప్రజలు

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్** నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ ఎన్నికల్లో బాగంగా 9వ వార్డుకి చెందిన బుడగ జంగం సోదరీ సోదరీమణుల సంపూర్ణ మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాణాపురం రాజు ని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని బుధవారం నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ని కలిసి వారి మద్దతును తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట బుడగ జంగం సోదరులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు

# యాప్ ఉంటేనే రైతులకు యూరియా సరఫరా చేస్తాం

## జిన్నారం వ్యవసాయ అధికారి రవీందర్ రెడ్డి



**జిన్నారం మేజర్ న్యూస్:** రైతులకు యూరియా పంపిణీపై జిన్నారం మండల వ్యవ సాయాధికారి రవీంద్రనాథ్ రెడ్డి రైతులకు కీలక సూచనలు చేశారు. బుధవారం ఆయన మున్సిపల్ లోని వ్యవ సాయ కార్యా లయంలో మాట్లా డుతూ.. ఇకపై యాప్ ద్వారా మాత్రమే యూరియా విక్రయాలు జరుగుతాయని స్పష్టం చేశారు. యూరియా కావాల్సిన రైతులు తప్పనిసరిగా తమ వెంట ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ కాపీలను తీసుకురావాలని సూచించారు. స్మార్ట్ ఫోన్లలో యాప్ ఇన్స్టాల్ చేసి యూరియా విక్రయాలు జరపాలన్నారు. మరిన్ని వివరాల కోసం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని వెల్లడించారు.

# జిల్లాలో ఘనంగా తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం




## – డిఆర్ఓ భుజంగరావు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. అసమానతలకు, వివక్ష లేకుండా సమానత్వం తో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రధాన లక్ష్యమని డిఆర్ఓ భుజంగరావు అన్నారు. బుధవారంతెలంగాణ సామజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి అద్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిఆర్ఓ భుజంగరావు పాల్గొన్నారు. ముందుగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ ను చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమానత్వం, సాధికారత పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. సమాజంలో వివక్షలు ,అసమానతలు,వర్గాభేదలు లేకుండా చూడాలని, రాజ్యాంగంలోని హక్కులు, బాద్యతలు అందరికి అందాలని ,బలహీన వర్గాలకు సమన అవకాశాలు ఇవ్వాలని , సామజిక న్యాయం అణగారిన వర్గాలకు అందేలా జిల్లా లోని అన్ని శాఖల అధికారులు ఈ అంశం పై అందరికి అవగాహన కల్పించాలని కోరారు.

# ఎంపీడీఓకు సర్పంచుల వినతి పత్రం అందజేత



మర్కుక్ మేజర్ న్యూస్: ప్రభుత్వ పథకాలు ,ఇందిరమ్మ ఇండ్ల ప్రోజిడింగ్ పత్రాల అందజేత , గ్రామాలలో పథకాల అమలులో గ్రామ ప్రథమ పౌరులైన సర్పంచులకు సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్ కార్యకర్తలే నిర్వహించటం తగదని మర్కుక్ సర్పంచుల ఫోరం అద్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ ఆద్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ అమీన బానుకు బుధవారం సర్పంచులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం ఉపాద్యాక్షులు కాసుల కొండల్ రెడ్డి , బుర్జికింది భారతిశ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నారన్నగారి కవిత రామ్మోహన్ రెడ్డి, కార్యదర్శి బుల్లె రాణి మల్లేశం,సభ్యులు నరిగే సత్తమ్మ, ,,దుభాషి భావాని బాలకృష్ణ, గిల్క బాలనర్సయ్య,గడ్డం శ్యామల ప్రవీణ్ యాదవ్ ,ఉపసర్పంచ్ సుధాకర్, నాయకులు సుధాకర్ రెడ్డి, బబ్బూరి శ్రీనివాస్ గౌడ్, కరుణాకర్,రాజు,తదితరులున్నారు.

# మహిళ సమైక్య భవనా పనులకు భూమి పూజ చేసిన సర్పంచ్



రేగోడు మేజర్ న్యూస్: వైద్య ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశానుసారం రేగోడు మండలంలోని లింగంపల్లిలో బుధవారం సర్పంచ్ ఆనందం, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ శివాజీ రావు లతో కలిసి మహిళా సమైక్య భవన పనులకు భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో సిసి పులమ్మ, వివో లీడర్ అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్ రావు ,వార్డు సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేస్తా

## – గ్రామాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతా

## – సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్



కొల్చారం సూర్య మేజర్ న్యూస్. మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని రాంపూర్ సర్పంచ్ ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేస్తూ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు బుధవారం కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో మాట్లాడుతూ ఆలయాల వద్దకు కరెంటు సరఫరా తో పాటు గ్రామంలో మురికి కాలువల మరమ్మత్తులు తోపాటు సిసి రోడ్డు ఇరువైపులా మట్టి వేషయమని పేర్కొన్నారు ప్రజల దాహార తీర్చేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు తో పాటు తన సొంత డబ్బులతో ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు గ్రామంలో విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడి బల్బులు బిగించామన్నారు ప్రభుత్వం నుంచి విడుదలైన అభివృద్ధి పనులు కూడా వేగవంతం చేస్తున్నామని తెలిపారు పది లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు ప్రజలు నమ్మకాన్ని మమ్ము చేయకుండా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజాసేవ చేయడమే నా లక్ష్మన్నారు ఏది ఏమైనా ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు నా సొంత డబ్బులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు నల్ల పోచమ్మ గుడి వద్దకు కరెంట్ సరఫరా లేకపోవడంతో గత పది సంవత్సరాల నుంచి గ్రామస్తులు గతంలో పాలించిన సర్పంచులను అడిగిన పట్టించుకోలేదని తెలిపారు విద్యుత్ అధికారులతో మాట్లాడి ఐదు స్తంభాలు వేసమన్వానారు విద్యార్థులకు ఇబ్బందులు కలవకుండా సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫారం వేరే చోటికి మార్చి గుడికి కరెంటు సరఫరా చేయడం జరిగిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం వార్డు సభ్యులు బాలమణి మధు రాందాస్ గోవర్ధన్ రెడ్డి విట్టల్ రెడ్డి సాయిరాం రవి ముదిరాజ్ విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ సంగమేశ్వర్ రెడ్డి తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఏడుపాయల వనదుర్గ అమ్మ వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





సూర్య కొల్చారం మేజర్ న్యూస్. ఏడుపాయ వన దుర్గ అమ్మ వారిని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ లు అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు ఆలయ మర్యాదలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



దుబ్బాక మేజర్ న్యూస్. దుబ్బాక మున్సిపాలిటీ కేంద్రంలోని పద్మశాలి సంఘం అధ్యక్షులు జిందం గాలయ్య బుదవారం రోజున దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. ఈ సందర్భంగా జిందం గాలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల కోసం కృషి చేస్తానని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే అబివృద్ధి సాధ్యమవుతుందనిఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 16 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మచ్చ శ్రీనివాస్, 18 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని శ్రీరాం సరస్వతి నరేందర్,20 వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అయిరేని అఖిల సాయి తేజ గౌడ్ గార్లు తదితరు నాయకులు పాల్గొన్నారు.


# పేద విద్యార్థులకు సాక్షి అండగా నిలవడం అభినందనీయం

## – మండల విద్యాధికారి వెంకట్ రాములు



మర్కుక్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని మంచి సంకల్పంతో సాక్షి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు ఎడ్యుకేషనల్ మెటీరియల్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని మండల విద్యాధికారి వెంకట్ రాములు కొనియాడారు. మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్ పాఠశాల, పాములపర్తి, దామర కుంట అలాగే కేజీబీవీ బాలికల గురుకుల పాఠశాలలో సాక్షి ఆధ్వర్యంలో బుధవారం పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలనే సేవా దృక్పథంతో సాక్షి ఆధ్వర్యంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల సాక్షి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని మర్కుక్ మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు జితేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు వందన, శ్రీనివాసరావు, పద్మారెడీ, గణేష్, ప్రసాద్, బుచ్చయ్య, కృష్ణ, నాగేశ్వరరావు, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ పాలన తరహాలోనే రేవంత్ సర్కార్



మేజర్ న్యూస్,నంగునూరు: ఇందిరమ్మ పాలన తరహాలోనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ పరిపాలిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పేట శంకర్ అన్నారు. మండల పరిధిలోని బద్దిపడగ గ్రామ నిరుపేదలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను బుధవారం స్థానిక సర్పంచ్ మంద లక్ష్మి తో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ఏ ప్రభుత్వాలు గూడులేని నిరుపేదలను పట్టించుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, గూడులేని నిరుపేదలకు ప్రభుత్వం నుండి ఐదు లక్షల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించుకోవడానికి నిరుపేదలకు అవకాశం కల్పించిందన్నారు. అదేవిధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేపాక లలిత ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నేను పాలకున్ని కాదు మీ సేవకున్ని

## - అధికార పార్టీకి ఓటు వేసి గెలిపించండి
## - 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల చిట్టిబాబు



అందోల్ మేజర్ న్యూస్: అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల చిట్టిబాబు అన్నారు. బుధవారం 14, 15,17 వార్డులో ఆయన పర్యటించి ఎన్నికల ప్రచారం చేశారు. అభివృద్ధి కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహాయ సహకారాలతో వార్డులను సుందరంగా తీరుస్తానని, ఈ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచి అమలు చేస్తుందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతు భరోసా, రైతులకు వ్యవసాయానికి ఉచిత కరెంటు, విద్యా వైద్యం అనేక అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో చురుకుగా కొనసాగుతు న్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి అభివృద్ధికి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో అభ్యర్థులు జోగ్యాల చంద్రకళ, నేనావత్ మేఘనా లు ఉన్నారు.

# మంత్రి సహకారంతో మరింతగా అభివృద్ధి చేస్తా

## - 10వ వార్డు అభ్యర్థి పట్లోళ్ల రేఖా ప్రవీణ్



అందోల్ మేజర్ న్యూస్: మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో మున్సిపల్ పట్టణంలోని 10వ వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పట్లోళ్ల రేఖ ప్రవీణ్ అన్నారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులో జోరుగా ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. కాలనీ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవు తుందన్నారు. అధికారం లేని పార్టీకి ఓటేసి అభివృద్ధిని దూరం చేసుకోవద్దని అన్నారు. వార్డు అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ఆదరించి ఆశీర్వదించాలని ఆమె కోరారు.

# 19 వ వార్డును మరింత అభివృద్ధి చేస్తా

## - వార్డు అభ్యర్థి అల్లే మంజుల శ్రీకాంత్



అందోల్ మేజర్ న్యూస్ : అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల రాజకీయ వేడి మొద లైంది. మున్సిపల్ పట్టణంలోని 19వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అల్లే మంజుల శ్రీకాంత్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ ఆశీస్సులతో 19వ వార్డులో ప్రజలకు సేవ చేసేందుకు మంజుల శ్రీకాంత్ ముందుకు వస్తున్నారు. ప్రజా సంక్షే మమే ధ్యేయంగా అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి అన్నారు. ఐదేళ్లు సేవకురాలుగా పని చేసేందుకు వార్డు ప్రజలు ఆశీర్వదించి అవకాశం కల్పించాలని ఆమె కోరారు. అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అందే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు. మంత్రి సహకారంతో నిధులు తెచ్చి 19వ వార్డును ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. జరుగుతున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఆమె వెంట గోవర్ధన్ గౌడ్, శేఖర్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ ఆంజనేయులుకు పీహెచ్.డీ



పటాన్ చెరు మేజర్ న్యూస్ : ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి పాటంశెట్టి ఆంజనేయులును డాక్టరేట్ వరించింది. 'ఎంచుకున్న ఔషధాల (ఇరినోటెకాన్, సునిటినిబ్) మెరుగైన క్యాన్సర్ నిరోధక సామర్థ్యం కోసం అల్ట్రాసౌండ్-ఆధారిత నానోబబుల్ ఔషధ పంపిణీకి మార్గదర్శనం' అనే అంశంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.కొలొరెక్టర్ క్యాన్సర్ చికిత్సలో వైద్యపరంగా ఆమోదించబడిన క్యాన్సర్ నిరోధక మందులు, ఇరినోటెకాన్, సునిటినిబ్ ల చికిత్సా సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి డెక్స్ట్రాన్-ఆధారిత, అల్ట్రాసౌండ్-ప్రతిస్పందించే నానోబబుల్లను అభివృద్ధి చేయడంపై డాక్టర్ ఆంజనేయులు పరిశోధన దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం గణనీయంగా మెరుగైన ఔషధ విడుదల, జీవ లభ్యత, క్యాన్సర్ నిరోధక కార్యకలాపాలను, తగ్గిన దైహిక విషప్రక్రియను ప్రదర్శించిందన్నారు.ఈ పరిశోధన ఫలితాలు నానోబబుల్-సహాయ ఔషధ పంపిణీని లక్ష్య, ఉద్దీపనలకు ప్రతిస్పందించే క్యాన్సర్ చికిత్సకు ఒక ఆశాజనక వేదికగా నిర్ధారిస్తాయని, భవిష్యత్తులో క్లినికల్ అనువాదానికి బలమైన సామర్థ్యాన్ని అందిస్తాయని వివరించారు.డాక్టర్ ఆంజనేయులు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పాఠశాలలో అనుమతి లేకుండా చెట్టు నరికివేత



రేగోడ్,ఫిబ్రవరి14(జనంసాక్షి): ఎలాంటి అనుమతి లేకుండానే రేగోడు మండలంలోని ప్యారారం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న చెట్టును గుర్తు తెలియని వ్యక్తులు నరికి తరలించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సంబందిత శాఖ అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# బీజేపీకి బిగ్ షాక్

## - కాంగ్రెస్ లో చేరిన బీజేపీ మున్సిపల్ ఉపాధ్యక్షులు మద్దుల యాదవ రెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చేర్వాపూర్ 6వ వార్డుకు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు దుబ్బాక పట్టణ ఉపాధ్యక్షులు మద్దుల యాదవ రెడ్డి బిగ్ షాక్ ఇచ్చారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై బీజేపీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ కూడవెల్లి రామలింగేశ్వర దేవస్థానం కమిటీ చైర్మన్ ఊషయ్య గారి రాజిరెడ్డి,6 వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిట్ల స్వామి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోరంట్ల రాంరెడ్డి, రంజిత్ రెడ్డి, స్వామి రెడ్డి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

# నూతన మంచినీటి బోరు మోటార్లను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గ్రామ సర్పంచ్ జన్నారెడ్డి



దుబ్బాక మేజర్ న్యూస్. మండల కేంద్రంలో బుదవారం రోజున భూంపల్లి గ్రామంలో శివాలయం మూడవ వార్డు.నాల్గవ వార్డు.ఐదవ వార్డు.లలో నూతన బోరు మోటర్లను ప్రారంభించారు.ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకి నీటి సమస్యలు తలెత్తకుండా ఉండాలని బోరు మోటర్లను ప్రారంభించామని అన్నారు.అనంతరం స్థానికులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్బంగా చైర్మన్ వెంకటయ్య తో పాటు భూంపల్లి గ్రామ సర్పంచ్ జన్నరెడ్డి,అక్బురు పేట-భూంపల్లి మండలం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మండల కుమార్,ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం,వార్డ్ సభ్యులు పర్స ప్రవీణ్,రాచకొండ రంజిత్,తాళ్ళ రాజు,భూంపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దోమకొండ నర్సింలు,కుర్మ రాజు,స్వామి, మల్లయ్య, రాములు, స్థానికులు, గ్రామస్థులు,ఇతరులు ఉన్నారు.

# వ్యయ పరిశీలకుల తనిఖీకి పూర్తి ఖర్చుల రికార్డులతో హాజరు కావాలి

## - జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్

సంగారెడ్డి, మేజా న్యూస్ ప్రతినిధి....మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచార ఖర్చులకు సంబంధించిన ప్రతి రూపాయిని నిబంధనల మేరకు ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ స్పష్టం చేశారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అభ్యర్థులు లేదా వారి అధికారిక ప్రతినిధులు ఎన్నికల ఖర్చులపై నిర్వహించే పరిశీలనకు మూడుసార్లు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గుమ్మడిదల, గడ్డపోతారం, ఇంద్రేశం, ఇస్నాపూర్, సంగారెడ్డి, సదాశివపేట, కోహీర్, ఆందోల్, జహీరాబాద్, నారాయణఖేడ్ మరియు జిన్నారం మున్సిపాలిటీలకు సంబంధించిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల రికార్డులనుమొదటి విడత -- ఫిబ్రవరి 5న, రెండవ విడత -- ఫిబ్రవరి 7న, మూడవ విడత ఫిబ్రవరి 9న పరిశీలించడంజరుగుతుందని పేర్కొన్నారు.ఈ పరిశీలన ఆయా తేదీలలో సంబంధిత మున్సిపల్ కార్యాలయాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య నిర్వహించ బడుతుందని తెలిపారు. అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు ఎన్నికల ఖాతా నిర్వహణ రిజిస్టర్లు, బిల్లులు, వోచర్లు, ఇతర సంబంధిత డాక్యుమెంట్లతో పరిశీలకుల ముందు ఆయా తేదీలలో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు.మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థికి అనుమతించ బడిన గరిష్ట వ్యయ పరిమితి రూ.1,00,000( ఒక లక్ష ) మాత్రమేనని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ప్రతి ఖర్చును ఖచ్చితంగా తమ ఖర్చుల ఖాతాలో నమోదు చేయాలని స్పష్టం చేశారు.



# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

## - డ్వాక్రా భవనాలు, స్కూల్ కాంపౌండ్ వాల్‌లకు 1.20 కోట్లతో శంకుస్థాపనలు
## - టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండల పరిధిలో గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత లక్ష్యంగా చేపట్టిన డ్వాక్రా భవనాలు, ప్రభుత్వ పాఠశాలల కాంపౌండ్ వాల్ నిర్మాణాలకు టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా గంగారం గ్రామంలో స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.20 లక్షలు, మాచేపల్లి గ్రామంలో స్కూల్ కాంపౌండ్ వాల్‌కు రూ.10 లక్షలు, అలియాబాద్ గ్రామంలో స్కూల్ కాంపౌండ్ వాల్‌కు రూ.8 లక్షలతో మాచేపల్లి డ్వాక్రా భవనం, సీతారామకుంట డ్వాక్రా భవనం (రెండు భవనాలు రూ.10 లక్షల చొప్పున), తోగర్‌పల్లి డ్వాక్రా భవనాలు (మూడు), కుతుబ్బాయిపేట డ్వాక్రా భవనం రూ.10 లక్షలతో మొత్తం డ్వాక్రా భవనాల నిర్మాణానికి రూ.90 లక్షలు స్కూల్ కాంపౌండ్ వాల్చుకు 30 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని, ముఖ్యంగా మహిళా సాధికారతే లక్ష్యంగా గ్రామ సమాఖ్య సంఘాలను బలోపేతం చేస్తున్నామని అన్నారు. గ్రామీణాభివృద్ధి ద్వారానే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్ వేణుగోపాల్, ఎంపీఓ . శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేణి నర్సింహారెడ్డి, గంగారం సర్పంచ్ సరిత అశోక్, మాచేపల్లి సర్పంచ్ లక్ష్మి కిషన్ నాయక్, అలియాబాద్ సర్పంచ్ లక్ష్మీ రత్నయ్య, తోగర్‌పల్లి సర్పంచ్ దివ్యవాణి ప్రశాంత్ గౌడ్, మల్కాపూర్ సర్పంచ్ అనిల్ మాజీ సొసైటీ చైర్మన్లు శ్రీకాంత్ రెడ్డి, మాణిక్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు అరుణ, నరసమ్మ, రఘువీర్ గౌడ్, మంజుల, హంసలేఖ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, జనరల్ సెక్రెటరీ నర్సింలు, సెక్రెటరీ రాజు, మల్లారెడ్డి, పార్టీ నాయకులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయంగా శక్తి ఎంక్లేవ్

## - మౌలిక వసతులు కల్పించాలని స్థానికుల విజ్ఞప్తి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం డివిజన్ పరిధిలోని శక్తి ఎంక్లేవ్ సమస్యలకు నిలయంగా మారిందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత పది సంవత్సరాలుగా స్థానికంగా నివసిస్తున్న 70 కుటుంబాలు సమస్యలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని వాపోయారు. తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాలనీలో ముఖ్యంగా రోడ్లు డ్రైనేజీ వ్యవస్థతోపాటు పరిసరాల పరిశుభ్రత పూర్తిగా కొరబడిందని చెబుతున్నారు. అధికార యంత్రాంగం కాలనీ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మహిళలు కాలనీవాసులు, విజ్ఞప్తి చేస్తున్నారు. కాలనీలో స్ట్రీట్ లైట్లు, మౌలిక వసతులను కల్పిస్తూ అభివృద్ధికి సహకరించాలని డివిజన్ అధికారులను కోరుతున్నారు. కార్యక్రమంలో శక్తి ఎంక్లేవ్ కాలనీ మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# యువకుడి దారుణ హత్య

## - జిఎంఆర్ కాలనీ లో ఘటన
## - కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు



జిన్నారం మేజర్ న్యూస్:గుర్తుతెలియని వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని కాజిపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి గ్రామం సర్వేనెంబర్ 181 జిఎంఆర్ కాలనీలో 25 నుంచి 30 సంవత్సరాల వయసున్న యువకుడు హత్యకు గురైనట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. యువకుడి ముఖంపై బండరాయితో కొట్టి చంపి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టారు. మృతుడి మర్మాంగం సున్తీ చేయబడి, కుడి చేతికి ఇత్తడి కడియం ఉంది. ఎడమ చెవికి చిన్న పోగు కూడా ఉందని గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలిస్తే 8712656729, 8712661841 సమాచారం తెలియజేయాలని పోలీసులు సూచించారు.

# పొంగుతున్న డ్రైనేజీ తొలగింపు చర్యలు

## - నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం డివిజన్ పరిధిలోని ఐడిఏ కాలనీలో పొంగిపొర్లుతున్న డ్రైనేజీ పేరిట నేటి దినపత్రిక సూర్య లో బుధవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు.ఈ మేరకు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి.ప్రదీప్ కుమార్ ఆదేశాలతో శానిటేషన్ సిబ్బంది రోడ్డుపై పారుతున్న మురుగునీటి తొలగింపు చేశారు. పోగైన మురుగునీరు సాఫీగా వెళ్లేందుకు చర్యలు తీసుకున్నారు. అధికారులు స్పందించడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారంలో కృషి చేస్తున్న సూర్య నేటి దినపత్రిక కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో శానిటేషన్ వినోద్ కుమార్, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు

## - జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ
## - రామచంద్రాపురం డివిజన్ లో రూ.40.70 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు





రామచంద్రాపురం మేజర్ న్యూస్ : మహా నగర అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం డివిజన్ పరిధిలో రూ.40.70 కోట్ల అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవనికి స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఆధ్వర్యంలో పలు ప్రారంభోత్సవాలకు, శంకుస్థాపనలకు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి లతో కలిసి ముఖ్యఅతిథిగా నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ హాజరయ్యారు. అందులో భాగంగా రామచంద్రాపురం శ్రీనివాస్ నగర్ కాలనీ పరిధిలో ఉన్న సోమేశ్వర ఆలయం వద్ద కమ్యూనిటీ హాల్, రామచంద్రపురంలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డివిజన్లో అభివృద్ధి కొరకు నూతన మంజూరు, శ్రీనివాస్ నగర్ లో గాంధీ బాలవిహార్ పార్క్, ఓల్డ్ రామచంద్రాపురంలో మీట్ మార్కెట్, రాయసముద్రం చెరువు సుందరీకరణ హెచ్ఎండిఏ, రాయసముద్రం చెరువులో మురికి నీరు మళ్లించాడనికి, రామచంద్రారెడ్డి నగర్ లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కాకతీయ నగర్ కాలనీలో థీమ్ పార్క్ (హెచ్ఎండీఏ), కాకతీయ నగర్ కాలనీలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల అభివృద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తో కలిసి నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ మాట్లాడుతూ.. నగరం నలువైపులా విస్తరిస్తున్నశీదు వల్ల జనాభాకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేశామని తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం, పలు శంకుస్థాపనలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ లో బిఆర్ఎస్ జోరుగా ప్రచారం ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరిన మాజీ ఎమ్మెల్యే





**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నారాయణఖేడ్ మున్సిపాలిటీలో 5, 6,10,12 వార్డులలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి5వ వార్డు అభ్యర్థిగా శేఖర్ కారు గుర్తుకు. 6వ వార్డు అభ్యర్థిగా సతీష్ కుమార్ కారు గుర్తుకు. 10వ వార్డు అభ్యర్థిగా సనా సుల్తానా సయ్యద్ ఆసిఫ్ కారు గుర్తుకు. 12వ వార్డు అభ్యర్థిగా పరశురాం కారు గుర్తుకు. ఓట్లను వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగామాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలో గత టీఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గల్లి గల్లికి సిసి రోడ్లను, ప్రతి ఇంటికి తాగడానికి నల్ల కలెక్షన్లు ఇచ్చి నీటిని అందించిన ఘనత మాకే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నూతన ఏఐటియుసి డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని జూకల్ శివారులో గల కన్వెన్షన్ హాల్ నందు బుధవారం ఏఐటీయూసీ 2026 డైరీని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేతులు మీదుగా ఘనంగా ఆవిష్కరించారు ఆవిష్కరణ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ: శ్రామికుల సంక్షేమం, హక్కుల కోసం ఏఐటియుసి ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుందని ఈ డైరీ మా కార్యకలాపాలకు మార్గదర్శకంగా ఉపయోగ పడుతుందని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అంగన్వాడి సమస్యల పైన ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు త్వరలో మీ సమస్య కూడా పరిష్కారమే విధంగా సీఎం మంత్రి సీతక్క దృష్టిలో కూడా ఉందని అన్నారు మీ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు సొంతభవనాలు లేని గ్రామాలలో కూడా నిర్మించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజీ రెడ్డి చిరంజీవి, ఏఐటియుసి సభ్యులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# గెలిచేది నేనే నిలిచేది నేనే ఇండిపెండెంట్ అభ్యర్థి విజయలక్ష్మి ఆంజనేయులు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణంలోని 30వ వార్డులో ఇండిపెండెంట్ కౌన్సిలర్ అభ్యర్థి గొల్ల విజయలక్ష్మి ఆంజనేయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ, తనకు ఒకసారి సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు.వార్డులో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.ఈ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వార్డు ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో జనార్దన్, అఖిల్, తూర్పు ఆంజనేయులు, అజీజ్,ఆంజనేయులు, రాజు, దేవదాస్, అరుణ్ చారీ, కృష్ణ, వంశీ, సాయి, వినయ్, ఆశిష్, కార్తీక్, కాలనీ పెద్దోళ్లు పాల్గొన్నారు



# ప్రచారం ఉధృతం చేసిన 7 వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి వంశీ యాదవ్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ప్రధాన పార్టీలు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. 7వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి వంశీ యాదవ్ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేర్చే బాద్యత తీసుకుంటానని ఆయన అన్నారు. 7 వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలు ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. వార్డుకు ఎక్కువ నిధులు తెచ్చి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు.ప్రచారం లో వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా 7 వ వార్డు బి ఆర్ ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి శరత్ యాదవ్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



ఒక్కసారి అవకాశం ఇవ్వండి తాను గెలిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేసి వార్డును అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచుతానని 7 వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి శరత్ యాదవ్ అన్నారు. మొట్టమొదటిసారి రాజకీయా ల్లోకి వచ్చిన నేను, రాజకీయ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి యువతరానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేలా పనిచేస్తానని ఆయన అన్నారు. మా అధినేత కెసిఆర్ ఆదేశాలతో ఇక్కడ పోటీ చేస్తున్నానని ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. వార్డు అభివృద్ధికై తన దగ్గర ప్రత్యేక ప్రణాళిక ఉందని దాన్ని అమలు చేసి చూపిస్తానని ఆయన అన్నారు.

# సేవకునిగా ఉంటా... అభివృద్ధి చేస్తా..!

## 9 వార్డు అభ్యర్థి మద్దూరి సునీత జగదీశ్వర్

**కోహిర్, మేజర్ న్యూస్:**

అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని, కోహిర్ మున్సిపాలిటీలోని 9వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మద్దూరి సునీత జగదీశ్వర్ అన్నారు. బుధవారం 9వ వార్డులో ఇంటింట ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఓటర్లకు వివరించారు. మాజి మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావుల సహాకారంతో వార్డును అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. వార్డు ప్రజలు ఆశీర్వాదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డు అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ఆదరించి ఆశీర్వదించాలని మద్దూర్ సునీత జగదీశ్వర్ కోరారు.

